

5లో

**రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి**
**సన్మానించిన ఐఎంఏ నూతన కార్యవర్గం**




# ప్రజాజ్యోతి

**నిజామాబాద్ కామారెడ్డి**

**శుక్రవారం 21-11-2025** **పేజీలు : 5**




3లో

## దక్షిణ కాశీని సందర్శించిన జిల్లా కలెక్టర్

* వేదమంత్రాలతో ప్రధాన అర్చకుల ఘన స్వాగతం

## కామారెడ్డి జిల్లా కేంద్రం లోని
# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన



* 58 వ గ్రంథాలయ జాతీయ వారోత్సవాలలో పాల్గొన్న మంత్రి సీతక్క

**కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 20. (ప్రజాజ్యోతి) :** గురువారం జిల్లా కేంద్రం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ఇందిరా గాంధీ స్టేడియంలో ఇండోర్ స్టేడియం, ఏఎంసి కామారెడ్డిలో వివిధ పనులకు శంకుస్థాపన. వృద్ధాశ్రమం ప్రారంభోత్సవం 58వ గ్రంథాలయ వారోత్సవాలలో మంత్రి సీతక్క ప్రభుత్వ **తరువాయి 2లో**

## సన్నం వరి ధాన్యానికి
# బోనస్ త్వరగా చెల్లించాలి



* **మంత్రి సీతక్కకు రైతుల వినతి పత్రం అందజేత**

**రామారెడ్డి నవంబర్ 20. (ప్రజాజ్యోతి) :** కామారెడ్డి జిల్లా కేంద్రం నుండి నిజామాబాదు జిల్లా సిరికొండ మండలానికి చెందిన మాలవత్ పూర్ణ తండ్రి ఇటీవల మరణించిన సందర్భంగా గురువారం వారి కుంటుంబానికి పరామర్శించిడనికి వెళ్తున్న తరుణంలో రామారెడ్డి మండల కేంద్రం నుండి సిరికొండ మండలం వైపు వెళ్తున్న మంత్రి సీతక్కను రామారెడ్డి మండల కేంద్రంలో రైతులు మంత్రి సీతక్క కాన్వాయ్ ను అడ్డుకున్నారు. రైతులు ఆవేదనతో తమ సమస్యను విన్నవించడం జరిగింది.గడిచిన యాసంగి సీజన్లో సన్న వడ్లు విక్రయించిన రైతులకు బోనస్ డబ్బులు ఇప్పటికీ జమ కాలేదు.ఈ విషయం పై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోంది. ఇచ్చిన మాటను నెరవేర్చడానికి వెనుకాడుతున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాటకు ఎగనామం పెట్టడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.సన్నవడ్లకే 500 బోనస్ చెల్లిస్తామని చెప్పి అధికారంలోకి రావడం జరిగిందని, బోనస్ **తరువాయి 5లో**



## ధర్పల్లి బీసీ జేఏసీ రిలే నిరాహార దీక్ష..

* **42% రిజర్వేషన్ సాధించే ఉద్యమ పోరాటంలో పిడికిలి బిగించిన బీసీలు.**

**ధర్పల్లి: నవంబర్: 20 (ప్రజా జ్యోతి) :** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రములోని గాంధీ చౌక్ లో బీసి,ఎస్సీ, ఎస్టీ,కులాల రిలే నిరాహార దీక్ష ధర్పల్లి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నిజామాబాద్ జిల్లా బీసీ జేఏసీ ఛైర్మెన్ లక్ష్మీ నారాయణ,వైస్ ఛైర్మెన్ బొబ్బిలి నర్సయ్య, అంబ దాస్, జేఏసీ సభ్యులు నాగరాజ్, కిషన్, గుట్ట గంగాధర్, **తరువాయి 6లో**

## పోలీసుల అదుపులో
## ఎం బి ఎం మార్కెటింగ్ చైన్ సిస్టం నిందితుడు

9లో

# కామారెడ్డి జిల్లా కేంద్రం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన

* **58 వ గ్రంథాలయ జాతీయ వారోత్సవాలలో పాల్గొన్న మంత్రి సీతక్క**

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 20. (ప్రజాజ్యోతి) : గురువారం జిల్లా కేంద్రం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ఇందిరా గాంధీ స్టేడియంలో ఇండోర్ స్టేడియం, ఏఎంసి కామారెడ్డిలో వివిధ పనులకు శంకుస్థాపన. వృద్ధాశ్రమం ప్రారంభోత్సవం 58వ గ్రంథాలయ వారోత్సవాలలో మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కర్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఏసిపి చైతన్య రెడ్డి, గ్రంథాలయ ఛైర్మెన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటగా జిల్లా కేంద్రం లోని ఇందిరా గాంధీ స్టేడియంలో లో కామారెడ్డి మునిసిపాలిటీలో అభివృద్ధి పనులు ఇందిరా గాంధీ స్టేడియంలోని ఇండోర్ స్టేడియం నిర్మాణానికి టియుఎఫ్ఐడిసి కింద అంచనా మొత్తం రూ.8.00 కోట్లతో ముఖ్యమైన ఇండోర్ స్టేడియం నిర్మాణం (బ్యాడ్మింటన్ కోర్టు, ఇండోర్ క్రీడలు, స్క్వాష్ కోర్టు, రైఫిల్ రేంజ్), ఎంట్రన్స్ ప్లాజా నిర్మాణం, ఇందిరా గాంధీ స్టేడియం కోసం కాంపౌండ్ వాల్ నిర్మాణం పార్కింగ్ ప్రాంతానికి ఇంటర్ లాకింగ్ పేవర్ బ్లాక్ లను అందించడం.. పచ్చదనాన్ని అందించడం. ఇండోర్ స్టేడియం వైశాల్యం: 35x60 మీటర్లు (2100 చ.మీ) కామారెడ్డి మునిసిపాలిటీలో టి యుఎఫ్ఐడిసి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు అంచనా మొత్తం రూ.9.58 కోట్లతో ముఖ్యమైన భాగాలు

ఎ) సిసి రోడ్లు.
బి) సిసి డ్రైయిన్లు / తుఫాను నీటి డ్రైయిన్లు
సి) బిటి రోడ్లు
డి) ఇతర అభివృద్ధి పనులు

కామారెడ్డి మార్కెట్ యార్డ్‌లో ఏఎంసి కింద టాయిలెట్ బ్లాక్ నిర్మాణం, కాంపౌండ్ వాల్ దెబ్బతిన్న ర్యాంప్‌ల నిర్మాణం. పనులకు 51 లక్షలతో నిర్మాణాలకు శంకుస్థాపన లు చేశారు. ప్రభుత్వ వృద్ధాశ్రమాన్ని జిల్లా ఇంచార్జ్ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించి 96 లక్షల వ్యయంతో వృద్ధాశ్రమాన్ని నిర్మించడం జరిగిందని వృద్ధఆశ్రమానికి ఇల్చి పూర్ గ్రామ శివారు నందు రెండు ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందన్నారు. .నిరాశ్రులైన వయోవృద్ధుల కోసం ఈ వృద్ధాశ్రమాన్ని ప్రభుత్వం నిర్మించడం జరిగిందని అన్నారు. ఈసందర్భంగా మంత్రి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ,మెంబర్ ఆఫ్ పార్లమెంట్ జహీరాబాద్ సురేష్ షెట్కర్ ,జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , జిల్లా, ఎస్పీ రాజేష్ చంద్ర వీరందరూ వృద్ధులతో కలిసి సహబంతి భోజనం చేసి ఆవరణలో మొక్కలు నాటారు. గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రీడింగ్ రూమ్ ప్రారంభించి మంత్రి సీతక్క ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "గ్రంథాలయాలు విజ్ఞాన గని. పుస్తకాల పఠనం వ్యక్తిత్వ వికాసానికి, సామాజిక చైతన్యానికి, ప్రజాస్వామ్య బలపరచడానికి బలమైన పునాది" అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పల్లెల్లో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ప్రతి విద్యార్థి, యువకుడు గ్రంథాలయాలను వినియోగించుకోవాలని డిజిటల్ లైబ్రరీలు, ఈ లెర్నింగ్ సౌకర్యాలను మరింతగా విస్తరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రంథాలయ అభివృద్ధి కార్యక్రమాలు, పఠన ప్రచారాలు, పుస్తక ప్రదర్శనలు నిర్వహించగా, స్థానిక ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. గ్రంథాలయాల ప్రాధాన్యం, పఠన సంస్కృతి విస్తరణపై అందరినీ చైతన్యపరుస్తూ, ఈ వారోత్సవాలను విజయవంతం చేసిన అధికారులు, సిబ్బంది, పౌరులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు అందజేశారు.





## డిజిటల్ మోసాల పై ప్రజలు జాగ్రత్త

* **ఎస్. ఐ ఆంజనేయులు సూచనలు**

గాంధారి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని రామ్ లక్ష్మణపల్లిలో ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అంశాలను ఎస్సై వివరించారు. కుటుంబ సభ్యుల పేర్లు చెప్పి డబ్బులు అడిగే స్కామ్‌లు, తెలియని నంబర్ల ద్వారా వచ్చే లింకులు, బ్యాంక్ వివరాలను అడిగే కాల్స్ మొత్తం ఇవి మోసపూరితమైనవేనని స్పష్టం చేశారు. ఇటువంటి సందేహాస్పద లింకులను క్లిక్ చేయకూడదని, ఎవరికీ ఓటిపి లు, బ్యాంక్ ఖాతా వివరాలు ఇవ్వకూడదని ఎస్సై ఆదేశించారు. సైబర్ నేరగాళ్ల పట్టు నుండి బయటపడేందుకు అప్రమత్తతే ప్రధాన ఆయుధమని, ఇటువంటి మోసాలకు పాల్పడుతున్న వారి పై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గ్రామంలో ఇటీవల కొన్ని మొబైల్ ఫోన్ మోసాలు చోటుచేసుకోవడంతో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని, అనుమానాస్పద పరిస్థితులలో వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందించాలని సూచించారు.

## గాంధారిలో 108, 102 అంబులెన్స్‌లపై ఆకస్మిక తనిఖీలు

* **అత్యవసర వైద్య సేవల నాణ్యత పరిశీలించిన జిల్లా కోఆర్డినేటర్**

గాంధారి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి) : గాంధారి మండల కేంద్రంలోని 108 మరియు 102 అంబులెన్స్ సేవలపై కామారెడ్డి జిల్లా 108-102-1962 కోఆర్డినేటర్ తిరుపతి గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అత్యవసర సేవల అందుబాటు, పరికరాల పరిస్థితి, స్పందన వేగంపై సమగ్ర పరిశీలన చేపట్టారు. అంబులెన్స్ వాహనాల్లో ఆక్సిజన్ సిలిండర్లు, వైద్య పరికరాలు, ఫస్ట్ రెస్పాన్స్ కిట్లు సరిగా ఉన్నాయా, ఆక్సిడెంట్ కేసులు నమోదులో ఎటువంటి లోపాలు లేవా అనే అంశాలను తిరుపతి స్వయంగా పరిశీలించారు. అలాగే విధుల్లో ఉన్న సిబ్బందితో సమస్యలు, అవసరాలు, సేవలపై అభిప్రాయాలు ఆరాతీశారు. తనిఖీలో 108 సిబ్బంది కమలాకర్, ప్రకాశ్ గౌడ్ పాల్గొన్నారు. అత్యవసర వైద్య సేవల గుణాత్మకతను పెంచడమే లక్ష్యంగా ఇటువంటి పరిశీలనలు తరచుగా నిర్వహించనున్నట్లు మేనేజర్ తెలిపారు.





## బిజెపి ఆధ్వర్యంలో సామూహిక వందేమాతరం ఆలాపన

* **వందేమాతరంకు 150 సంవత్సరాలు**

సదాశివనగర్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి) : స్వాతంత్ర పోరాటంలో ముఖ్య భూమికను పోషించిన వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర బిజెపి, జిల్లా శాఖ పిలుపు మేరకు సదాశివనగర్ బిజెపి మండల శాఖ తరపున అధ్యక్షులు కుంట రాంరెడ్డి ఆధ్వర్యంలో సామూహిక వందేమాతరం ఆలాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు అమృత భూంరావు, తిరుమల చక్రధర్ గౌడ్, జిల్లాల రమేష్ రెడ్డి, జిల్లా నాయకులు, గంగారెడ్డి, సాయిలు. మండల పట్టణ నాయకులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతికి బయలుదేరిన సనాతన సభ్యులు

సదాశివనగర్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి) : సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన సనాతన సభ్యులు గురువారం తిరుమల తిరుపతికి బయలుదేరారు. ఈనెల 22న తిరుపతిలో జరగనున్న అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో భజన కీర్తనలు ఆలపించనున్నారు. భజన మండలి సభ్యులను సదాశివనగర్ మాజీ ఉప సర్పంచ్ వంకాయల రవి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల నర్సారెడ్డి, వడ్ల మురళి, జంగం గంగాధర్, అశోక్ రెడ్డి, పెద్ద బాబయ్య లక్ష్మీకాంతం, బాల్ రెడ్డి, దుర్గయ్య, చిన్న బాలయ్య, చిన్న గంగయ్య, రమేష్, శంకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో
# వృద్ధురాలికి బి నెగిటివ్ రక్తం అందజేత

* 26 వ సారి రక్తదానం చేసిన వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ రెడ్డి
* ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 20. (ప్రజాజ్యోతి) : కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ రెడ్డి మానవతా దృక్పథంతో ఎల్లారెడ్డి లోని ప్రైవేట్ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై సత్తవ్వ (65) వృద్ధురాలికి అత్యవసరంగా బి నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభ్యం కాకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో వారికి కావలసిన రక్తాన్ని సకాలంలో అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఓ,ఏ,బి,ఏబి నెగిటివ్ గ్రూపులకు సంబంధించిన రక్తం దొరకడం చాలా కష్టంతో కూడుకున్న పని అని తక్కువ మంది రక్తదాతలు మాత్రమే అందుబాటులో ఉంటారని అలాంటి రక్తదాతల్లో అశోక్ రెడ్డి ఒకరిని అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి ఎల్లప్పుడూ సకాలంలో బి నెగటివ్ రక్తాన్ని అందజేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడని అన్నారు. సంవత్సర కాలంలో మూడుసార్లు రక్తదానం చేస్తూ ఎన్నో సందర్భాల్లో గర్భిణీ స్త్రీలకు వివిధ ఆపరేషన్ల నిమిత్తమై డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలిచిన రక్తదాత అశోక్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు. ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) నిరంతరం కృషి చేస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్, టెక్నీషియన్లు జీవన్,వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.



## దక్షిణ కాశీని సందర్శించిన జిల్లా కలెక్టర్

* ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో ఘన స్వాగతం పలికారు

భిక్కనూరు నవంబర్ 20(ప్రజాజ్యోతి) : భిక్కనూరు పట్టణంలోని సుప్రసిద్ధ స్వయంభు లింగ మహా క్షేత్రంకి కార్తీక మాసం చివరి రోజు కావడంతో ఆలయంలో కోటి దీపోత్సవం సంద ర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఘన స్వాగతం పలికి పూజలు,అభిషేకాలు నిర్వహించి తీర్థ,ప్రసాదాలను అందించారు. అనంతరం దేవాలయ పరిసరాలను భక్తుల సౌకర్యాలను నిర్వహణ అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇస్తూ.. ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చడానికి ప్రభుత్వాన్ని సిఫారసు చేస్తా అన్నారు.

# మంత్రి కాన్వాయ్ ని అడ్డుకున్నారని కేసు నమోదు

* బిఆర్ఎస్ కార్యకర్తలపై కేసు నమోదు



రామారెడ్డి నవంబర్ 20 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ (సీతక్క) ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి షబ్బీర్ అలీ, కామారెడ్డి జిల్లా కేంద్రంలో పలు కార్యక్రమాలకు పాల్గొనేందుకు జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి సీతక్క కాన్వాయ్ ను రామారెడ్డి మండల కేంద్రంలోని పిఎసిఎస్ వరి కొనుగోలు కేంద్రం వద్ద, కొందరు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పలు రకాల సమస్యలపై మంత్రి సీతక్కకు వినతి పత్రం



ఇవ్వడానికి కాన్వాయను అడ్డుకున్నారు. ఇదే క్రమంలో మంత్రి సీతక్క వారికి సమాధానం ఇస్తూ అదేవిధంగా అక్కడే ఉన్న రైతులకు సన్న రకానికి బోనస్ కూడా అందజేయడం జరుగుతుందని, ఏదైనా సమస్య ఉన్నట్లయితే సమయం చూసుకొని మీ యొక్క సమస్యలను విన్నవించాలని అక్కడి నుండి వెళ్ళిపోయారు. తదుపరి నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం పాకల్ గ్రామంలో మాలవత్ పూర్ణ తండ్రి కాలం చేసినందున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలపడానికి బయలు దేవతున్న కాన్వాయ్ ను కొందరు బిఆర్ఎస్ నాయకులు రైతుల ముసుగులో కావాలని మంత్రి కాన్వాయ్ ను అడ్డుకున్నారని కొంతమంది బిఆర్ఎస్ కార్యకర్తలు అకస్మాత్తుగా వచ్చి అడ్డుకున్నారన్న కారణంగా మంత్రి సీతక్కకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని డ్యూటీలో ఉన్న సంబంధిత పోలీసు అధికారి దాఖలు చేసిన ఫిర్యాదు మేరకు, కాన్వాయ్ ను అడ్డుకున్న కొందరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగల శ్రీనివాస్ గుప్తా, నారెడ్డి దశరథ్ రెడ్డి మాజీ ఎంపీపీ, కొత్తొల్ల గంగారం ఉప్పలవాయి మాజీ సర్పంచ్,బాలదేవ్ అంజయ్య రామారెడ్డి, లేగల ల్యాగల మహిపాల్ రామారెడ్డి, హన్మయల్లా రాజయ్య రామారెడ్డి, వీరిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై బి. రాజశేఖర్ తెలిపారు.

# ఉరి వేసుకుని మహిళా మృతి



రామారెడ్డి, నవంబర్ 20 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి గ్రామానికిచెందిన ధరణి మమత (28) ఆరోగ్య సమస్యలతో (ఫిట్స్, కిడ్నీ వ్యాధి) తో గత కొద్ది రోజులుగా బాధపడుతూ, కుటుంబ సమస్యల వల్ల దీర్ఘకాలంగా మనస్తాపానికి గురై గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని తల్లి తుప్పతి భాగవ్వ పోలీస్ లకు ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్సై పి.రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# యూరియా అక్రమంగా తరలింపు




* కమిషన్లకు అలవాటు పడి
* చోద్యం చూస్తున్న అధికారులు

బీబీపేట మండల్, ప్రజా జ్యోతి, నవంబర్ 20 : బీబీపేట మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో యూరియా కోసం మూడు నెలల క్రితం డిడి చెల్లించినా కూడా అగ్రికల్చర్ ఆఫీసర్ ఏవో నరేంద్ర ఇండెంట్ పెట్టక జాప్యం చేస్తున్నాడు అని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు శ్రీ లక్ష్మీనరసింహ ఫర్టిలైజర్ దుకాణదారు యజమాని పక్క జిల్లాకు యూరియాను ట్రాక్టర్లలో తరలిస్తున్న కూడా అగ్రికల్చర్ ఆఫీసర్ నరేంద్ర కమిషన్లకు అలవాటు పడి చూసి చూడనట్లు చేస్తున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నెలల క్రితమే బీబీపేట మండలంలో యూరియా సరఫరా లేక ఇబ్బంది పడ్డ విషయం అందరికీ తెలిసింది కానీ మరి ఇప్పటికి కూడా వ్యవసాయ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు న్యాయం

భిక్కనూరు నవంబర్ 20 (ప్రజాజ్యోతి) : భిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామంలో మొదటి విడత లో 59 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా లబ్ధిదారులందరూ ఇంటి నిర్మాణ పనులు చేపట్టగా సకాలంలో నిధులు మంజూరు కావడంతో ఇంటి పనులు పూర్తవడానికి సిద్ధంగా ఉన్నాయి. ఎవరికైతే రాలేదో వారు ఎటువంటి నిరుత్సాహానికి గురి కావద్దని వారికి రెండవ విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి తెలిపారు.

# సంఘ సమావేశంలోనే లావాదేవీలు జరపాలి..

* ఏపీఎం రాంనారాయణ గౌడ్



నాగిరెడ్డిపేట,నవంబర్20(ప్రజాజ్యోతి): మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ సంఘం ప్రతినెలా సంఘ సమావేశాలు నిర్ణయించిన తేదీల్లో ఏర్పాటు చేసుకొని, సమావేశంలోనే అన్ని రకాల లావాదేవీలు జరపాలని మండల ఐకెపి ఏపిఎం రాంనారాయణ గౌడ్ తెలిపారు. గురువారం మండలకేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ గ్రామ సంఘాలు ప్రతినెల నిర్ణిత సమయంలోనే సమావేశంలో ఏర్పాటు చేసుకోవాలని,ఆ సమావేశంలోని పుస్తకాలు రాయించి అన్ని రకాల లావాదేవీలు అక్కడే జరపాలని తద్వారా ఎలాంటి అవకతవకలకు వీలుండదని ఆయన సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా యూనిఫాం పంపిణీ,లోకోస్ యాప్,సంస్థాగత నిర్మాణం,బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి తదితర అంశాల గురించి మండల సమైక్య సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు బెస్త శాంత,కార్యదర్శి మంజుల,కోశాధికారి మమత,తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ జ్ఞానేశ్వర్ కుమార్,ఫీల్డ్ ఆఫీసర్ ముత్యంరెడ్డి,సిసిలు దత్తు,రమేష్,నారాయణ,రవి,నజీర్,రషీద్,సావిత్రి,అకౌంటెంట్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# యూరియాను పాసు పుస్తకాల ద్వారానే విక్రయించాలి

- ఎల్లారెడ్డి ఏడీఏ సుధామాధురి

నాగిరెడ్డిపేట్, నవంబర్20 (ప్రజాజ్యోతి): రైతులకు యూరియాను సొసైటీ ద్వారా ఇచ్చిన యూరియా పాసు పుస్తకాల ద్వారానే విక్రయించాలని ఎల్లారెడ్డి ఏడీఏ సుధామాధురి అన్నారు.గురువారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని ఫెర్టిలైజర్స్ దుకాణ యజమానులచే సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫెర్టిలైజర్స్ దుకాణ యజమానులకు సీడ్ పెస్టిసిడ్స్ ఫెర్టిలైజర్స్ ఆన్లైన్ లైసెన్స్ మేనేజ్మెంట్ సిస్టం గురించి వివరించారు.యాసంగి సాగుకోసం సీడ్ ఫెర్టిలైజర్స్ పెస్టిసిడ్స్ ప్రణాళికల గురించి చర్చించారు.రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియాను విక్రయించాలని సొసైటీ మరియు ప్రైవేట్ డీలర్స్ రైతులకు యూరియా పాసుపుస్తకం ద్వారానే విక్రయించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.డీలర్స్ వ్యాపార పరంగా తీసుకోవలసిన చట్టపరమైన జాగ్రత్తలు వాటి ఆవశ్యకత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్,ఫెర్టిలైజర్స్ దుకాణ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల బూటకపు ఎన్కౌంటర్లను ఖండిస్తున్నాం

* అరెస్టు చేసిన మావోయిస్టులను కోర్టుల హాజరపరచాలి
* సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్



కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 20. {ప్రజాజ్యోతి} : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథిగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో జరుగుతున్న భూటక ఎన్కౌంటర్లను సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తరపున ఖండిస్తున్నామని అన్నారు బిజెపి ప్రభుత్వం ఆదివాసీల కాళ్ళ కింద ఉన్న ఖనిజ సంపదను అడవులను అమెరికా బ్రిటన్ జర్మనీ జపాన్ దేశాలకు చెందిన పెట్టుబడిదారులతోపాటు అదానీ అంబానీలకు కట్టబెట్టేందుకు వారితో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నక్సలైట్ల పేరుతో అమాయకులైన ఆదివాసీలను చంపుతూ మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారు దొరికిన వారిని కోర్టులో హాజరు పరచకుండా చిత్రహింసల గురిచేసి ప్రాణాలు తీస్తే కోర్టులు ఎందుకని ప్రశ్నించారు ఈ రాజ్య హింసను మానవ హక్కుల సంఘాలు ప్రజా సంఘాలు విద్యార్థులు మేధావులు ఖండించాలన్నారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వెంకట్ గౌడ్ మేతిరామ్ నాయక్ కొత్త నరసింహులు నాయకులు మోహన్ దశరథ్ పాల్గొన్నారు.

# రైతు ఇంట్లో పుట్టి ప్రజా నాయకుడిగా ఎదిగిన ఉమ్మన్న మనోహర్ రెడ్డి

* నాగిరెడ్డిపేట జడ్పీటీసీ బరిలో బీఆర్ఎస్ అభ్యర్థిగా సిద్ధం



నాగిరెడ్డిపేట్, నవంబర్ 20(ప్రజాజ్యోతి): రైతు ఇంట్లో పుట్టి... ప్రజా సేవనే లక్ష్యంగా పెట్టుకున్న నాయకుడు... అంచెలంచెలుగా ఎదుగుతూ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యక్తి...నాగిరెడ్డిపేట మాజీ జడ్పీటీసీ ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి.కామారెడ్డి జిల్లాలోని నాగిరెడ్డిపేట్ మండలంలోని ప్రజల హృదయాలను గెలుచుకున్న ఈ నాయకుడు... రాబోయే ఎన్నికల్లో నాగిరెడ్డిపేట జడ్పీటీసీ స్థానం నుంచి బీఆర్ఎస్ తరపున బరిలోకి సిద్ధమవుతున్నట్లు ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

**తండ్రి బాటలో కుమారుడు**

ఆత్మకూరు గ్రామానికి చెందిన రైతు దంపతులు రాం రెడ్డి - సాయమ్మ దంపతుల ఇంట జన్మించిన మనోహర్ రెడ్డి చిన్ననాటి నుంచే ప్రజా సమస్యలతో పరిచయం.అయనకు రాజకీయాల్లో తొలి గురువు... ఆయన తండ్రి రాంరెడ్డే.1978లో ఉప సర్పంచ్... 1982లో సర్పంచ్... తర్వాత ఎల్లారెడ్డి సహకార బ్యాంక్ డైరెక్టర్గా సేవలందించిన తండ్రి రాంరెడ్డి అయన చూపిన ప్రజాసేవ మార్గమే... మనోహర్ రెడ్డి రాజకీయ జీవితానికి పునాది అయింది.

* **అంచెలంచెలుగా రాజకీయ ఎదుగుదల**

సాధారణ కార్యకర్తగా ప్రారంభమైన ఈ ప్రయాణం... ఒక్కో మెట్టుగా ఎదుగుతూ పెద్ద బాధ్యతలవరకూ చేరింది."

* 1989 - నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షుడు
* 1992-98 - తాండూర్-కిచ్చెనపేట సహకార సంఘం పరిమితి డైరెక్టర్
* 2008 - జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి
* 2014 - ఆత్మకూరు ఎంపీటీసీగా ఘన విజయం
* 2014 - ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
* 2019 - నాగిరెడ్డిపేట జడ్పీటీసీగా 2,023 ఓట్ల మెజారిటీతో ప్రాభవ గెలుపు
* 2019 ఆగస్టు - జడ్పీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి
* 2021 అక్టోబర్ 2 - గాంధీ జయంతి రోజున బీఆర్ఎస్ పార్టీలో చేరిక

పదవి కోసం కాదు... పదవి ద్వారా ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని మనోహర్ రెడ్డి తరచుగా చెబుతుంటారు.

* **రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సిద్ధం**

రాబోయే ఎన్నికల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట జడ్పీటీసీ స్థానం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరపున బరిలోకి దిగడానికి పార్టీ అధిష్ఠానం మేరకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.ప్రజలకు మరోసారి సేవ చేసే అవకాశం రావాలని...ప్రతి ఓటరి సమస్యలో తాను ఉంటానని... తాను చేసిన సేవకు ప్రజలు నిలువెత్తు నిదర్శనమని ఆయన ధృడంగా చెబుతున్నారు."

* **'రైతు బిడ్డ నుంచి ప్రజా నాయకుడిగా**

రైతు బిడ్డగా మొదలైన ఈ ప్రయాణం... నేడు ప్రజల అభిమానం, నమ్మకం, విశ్వాసంతో ప్రజా నాయకుడిగా రూపుదిద్దుకుంది.తండ్రి చూపిన మార్గంలో నడుస్తూ... గ్రామాలు తిరుగుతూ...సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపుతూ... ప్రజల్లో బలమైన ఆదరణని సంపాదించిన నేత మనోహర్ రెడ్డి." సమాజ శ్రేయస్సే నా లక్ష్యం... బీఆర్ఎస్ తరపున జడ్పీటీసీగా మరోసారి సేవ చేసేందుకు సిద్ధం

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ పరీక్షలు ప్రారంభం

నిజామాబాదు రూరల్: నవంబర్, 20 (ప్రజా జ్యోతి) : తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ బీ సీ బీ సీ ఎస్ ఒకటవ,మూడవ,ఐదవ, సెమిస్టర్ (రెగ్యులర్) మరియు రెండవ, నాల్గవ, ఆరవ, సెమిస్టర్ (2021, 2022, 2023, 2024, 2025 బ్యాచ్ల) బ్యాక్ లాగ్ థియరీ పరీక్షలు ఉమ్మడి జిల్లా వ్యాపితంగా 30 సెంటర్లలో ఈరోజు నుండి ప్రారంభమయ్యాయి. ఉదయం జరిగిన పరీక్షలకు 5437 మంది విద్యార్థులు ఉండగా 5193 మంది విద్యార్థులు హాజరు అయ్యారు 244 మంది విద్యార్థులు గైరాజరయ్యారు.మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 6082 మంది విద్యార్థులు ఉండగా 5645 మంది విద్యార్థులు హాజరు కాగా 437 మంది విద్యార్థులు గైరాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంటా చంద్రశేఖర్ తెలిపారు.

# మాలల రణబేరి మహాసభను విజయవంతం చేయండి

ఇందల్వాయి, నవంబరు 20( ప్రజా జ్యోతి) : హైదరాబాద్ లోని సరూర్ నగర్ మైదానం లో ఈ నెల 23 న జరిగే మాలల రణబేరి మహాసభ ను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చౌక్కాం దేవి దాస్ పిలుపు నిచ్చారు. గురువారం ఇందలవాయి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అనంతరం మాలల రణబేరి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు సూచనలకు విరుద్ధంగా 2011 జనాభా లెక్కలతో సరైన ఎంపారికల్ డేటా లేకుండా కులాల వారిగా చేసిన ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉప సంహరించుకోవాలని డిమాండ్




చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టిన విధంగా చేవెళ్ల డిక్లరేషన్ కు కట్టుబడి ఉండాలని, ఎస్సీల జనాభా కనుకునంగా ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని పెంచి దళితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చౌక్కాం దేవి దాస్, ఉపాధ్యక్షుడు గంగాధర్, జాయింట్ సెక్రటరీ గంగాధర్, నాంది వినయ్ కుమార్,రూరల్ ఇంచార్జీ తలారి సాయన్న, పాశం కుమార్,ఇందలవాయి అధ్యక్షులు నీరడి గంగాధర్, పాశం దీపక్ డిచ్పల్లి అధ్యక్షులు కాంతారావు, ధర్పల్లి అధ్యక్షులు లక్పతి, గౌరవ అధ్యక్షులు చెక్ పవర్ సాయన్న , పాశం నర్సింలు, నాయకులు అసది సాయన్న , బొక్క గంగాధర్, ఎడ్ల రాజేశ్వర్, నిరది రాజన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు



## జాతీయ జాంబోరీకి
# సత్యశోధక్ విద్యార్థుల ఎంపిక

నిజాంబాద్ రూరల్: నవంబర్, 20 (ప్రజా జ్యోతి) : ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం లక్నోలో ఈ నెల 23 నుండి 29వరకు జరిగే స్కౌట్స్, గైడ్స్ 19వ జాతీయ జాంబోరీ, డైమాండ్ జూబ్లీ గ్రాండ్ ఫినాలికి సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాలకు చెందిన 11 మంది స్కౌట్స్ & గైడ్స్ విద్యార్థులు ఎంపికైనారని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య తెలిపారు. పాఠశాలకు చెందిన స్కౌట్స్ జి. అద్వైత్ రెడ్డి,యం. శ్రీవర్ధన్, బి. విష్ణు వర్ధన్, ఎ. రమనీష్, బి. స్నేహిత్. గైడ్స్ యన్. స్నితిక రెడ్డి, జి. శ్రీనిధి, బి. రష్మిత, బి. పల్లవి, కె. శృతిక లు ఎంపికైనారు. జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. గురువారం ఎంపికైన విద్యార్థులను పాఠశాలలో స్కౌట్స్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె. సాల్మన్ అభినందించారు. జాతీయ జాంబోరిలో జరిగే వివిధ అంశాలలో విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య గైడ్ కెప్టెన్ యస్. వనిత, విద్యార్థులు పాల్గొన్నారు.




# ధర్పల్లి బీసీ జేఏసీ రిలే నిరాహార దీక్ష..

*** 42% రిజర్వేషన్ సాధించే ఉద్యమ పోరాటంలో పిడికిలి బిగించిన బీసీలు.**

ధర్పల్లి: నవంబర్: 20 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రములోని గాంధి చౌక్ లో బీసి,ఎస్సీ, ఎస్టీ,కులాల రిలే నిరాహార దీక్ష ధర్పల్లి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నిజామాబాద్ జిల్లా బీసీ జేఏసీ ఛైర్మెన్ లక్ష్మీ నారాయణ,వైస్ ఛైర్మెన్ బొబ్బిలి నర్సయ్య, అంబ దాస్, జేఏసీ సభ్యులు నాగరాజ్, కిషన్, గుట్ట గంగాధర్, ప్రమోద్, మురళి, హైమద్ సంగీభవం తెలపడానికి ధర్పల్లి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ రిలే నిరాహారదీక్షలో నిజామాబాద్ జిల్లా బీసీ జేఏసీ ఛైర్మెన్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... బీసీ లు సంగటితంగా కండి బీసీ ఉద్యమాన్ని గ్రామా స్థాయినుండి రాష్ట్ర వ్యాప్తంగా ముందుకు తీసుకువెళ్లాలని తెలంగాణ రాష్ట్ర సాధనలో రిలే నిరాహార దీక్ష నిర్వహించిన మొదటి మండలంగా ధర్పల్లి మండలాం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. అంతం కాదు ఆరంభం ధర్పల్లి గ్రామాన్ని స్ఫూర్తిగా తీసుకుని జిల్లాలోని వివిధ గ్రామాల బీసీ జేఏసీ లు రిలే నిరాహార దీక్షలు చేపట్టేలా బీసీ లు కార్యాచరణ తో వెళ్లాలని అన్నారు. మీరెంతో మీకంతే మేమెంతో మాకంత మీరు మాకిచ్చేది ఏందీ మాకు మేమే సాధించుకుంటామని అన్నారు. ధర్పల్లి మండల బి సి జేఏసీ కన్వీనర్ సంబేటి సుమన్ మాట్లాడుతూ... ధర్పల్లి మండలంలో బీసీ జేఏసీ తరపున బీసీ 42 శాతం రిజర్వేషన్ల సాధన కేవలం స్థానిక ఎన్నికలలోనే కాకుండా చట్ట సభల్లో విద్యా, ఉద్యోగ, రాజకీయంగా రాజ్యాధికారం సాధించేవరకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుత ఉద్యమాలు చేపట్టాలని అన్నారు. బీసీ 42% రిజర్వేషన్ సాధనలో బీసీ లు బీసీ జేఏసీ ఉద్యమాలకు ముందుండి బీసీ ల ఐక్యతను చూపెట్టి కేంద్ర రాష్ట్రాలు 42% రిజర్వేషన్ చట్టసభల్లో అమలుపరిచేలా కృషిచేయాలనీ అన్నారు. అదేవిధంగా ఏ ఉద్యమమైన ఒక్కరితో మొదలై మహా సముద్రంగా ప్రళయంల మారుతుందని అన్నారు. న్యాయభద్ధమైన బీసీ రిజర్వేషన్ ల హక్కుల సాధనకై ఉద్యమ వీరులు గలం విప్పాలని పిలుపినిచ్చారు. అత్యధిక జనాభా కలిగిన బీసీలు అన్నీ రకాలుగా వెనుకబడి ఉన్నారని ఇకనైనా బానిస బ్రతుకులు మాని రాజ్యాధికారం కోసం ఎగబడాలని అన్నారు. వడ్డించే వాడు మన వాడైతే ఎక్కడ ఉన్న కడుపు నిండా భోజనం లభిస్తుందని అన్నారు. అనంతరం జేఏసీ కో కన్వీనర్ చెలిమేల నర్సయ్య, సిపిఎం ఎల్ న్యూడెమోక్రసి భీంగల్ ఏరియా ప్రధాన కార్యదర్శి బాలయ్య మాట్లాడుతూ...బీసీ కులాలలో బడుగు బలహీన వర్గాలు వెనుకబడిన తరగతుల కుటుంబాలు తెలంగాణ రాష్ట్రంలో కోకోల్లలుగా ఉన్నాయని,ఆంధ్ర రాష్ట్రం నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో మలిదశ ఉద్యమాలు ఆనాడు చేపట్టి ,ఎందరో మహనీయుల బలిదానాల వల్ల ఆహుతి అయిన మహానుభావులలో అత్యధికంగా బీసీ కులాల వెనుకబడిన వర్గాల నుండి పోరాడి తెచ్చుకున్న తెలంగాణను ఇకనైనా తీర్చి దిద్దుకుందామన్నరు. ఈ బానిస సంకేళ్ళ బ్రతుకులు అని, బిసి కులాల బడుగు బలహీన వర్గాలకు 42% శాతం రిజర్వేషన్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చొరవచేసుకుని రానున్న స్థానిక ఎన్నికలలో అవకాశాలు కల్పిస్తే బీసీ,ఎస్సీ,ఎస్టి, కుల వర్గాలకు రాజకీయ రీత్యా ఉద్యోగాల రీత్యా అభివృద్ధి కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పడాలని,రిలే నిరాహార దీక్ష చేపట్టామని అన్నారు. దీక్షలో భాగంగా ప్రభుత్వాలను వేడుకున్నారు. నిరాహార దీక్షలో ధర్పల్లి మండల కన్వీనర్ సంబేటి సుమన్,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్ సురేందర్,చెలిమెల నవీన్,శ్రీనివాస్ గౌడ్,కటికే శంఖర్ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ ఆదర్శ పాఠశాలలో
# "ఏక్ భారత్–శ్రేష్ఠ భారత్" కార్యక్రమం

నిజామాబాద్ రూరల్, నవంబర్ 20 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలోని పీయం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల & కళాశాలలో "ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్" కార్యక్రమాన్ని విద్యార్థులు గణాంగా నిర్వహించారు. భారతదేశంలోని సంస్కృతుల మధ్య ఉన్న వైవిధ్యాన్ని ఒకే వేదికపై ప్రదర్శించడం ద్వారా 'ఏకత్వంలో వైవిధ్యం' భావనను బలపరచడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ ఏడాది జత రాష్ట్రంగా ఎంపికైన హర్యానా సాంస్కృతిక విశిష్టతలను విద్యార్థులు సృజనాత్మకంగా పరిచయం చేశారు. హర్యానా సంప్రదాయ నృత్యాలు, జానపద గేయాలు, ప్రత్యేక వంటకాల ప్రదర్శనలు, రాష్ట్రాన్ని ప్రతిబింబించే మోడళ్లు, పోస్టర్లు కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంతేకాక, జత రాష్ట్రంపై ఆధారంగా క్విజ్, వ్యాసరచన, నినాదరచన వంటి పోటీలను కూడా నిర్వహించారు. ఈ కార్యకలాపాలు విద్యార్థుల్లో భాషా ఆధరణ, సాంస్కృతిక పరస్పర అవగాహన, జాతీయ ఐక్యత వంటి విలువలను పెంపొందించడంలో ఎంతో దోహదపడినట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు చెప్పారు. పాల్గొన్న విద్యార్థులందరికీ పాఠశాల ప్రతిష్టానుండి ప్రశంస పత్రాలు అందజేయగా, కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పర్యవేక్షించారు.

# 20 కోట్ల సి ఆర్ ఆర్ నిధులు మంజూరు చేయాలని
# మంత్రి సీతక్క కు వినతి

* తూంపల్లి,పాకాల గ్రామాల మధ్య బ్రిడ్జి కొరకు నిధులు మంజూరు చేయాలి
* నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి



నిజామాబాద్ రూరల్: నవంబర్, 20 (ప్రజా జ్యోతి) : 20 కోట్ల సి ఆర్ ఆర్ 2025 26 నిధులు మంజూరు చేయాలనీ మంత్రి సీతక్క కు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి వినతిపత్రం అందజేశారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం 170 గ్రామపంచాయతీలు, ఏడు మండలాలు ఉన్నాయని, నిజామాబాద్ జిల్లాలో అతిపెద్ద విస్తీర్ణం, రోడ్లను కలిగి ఉందని అన్నారు. గరిష్టంగా ఎస్సీ, ఎస్టీ నివాసాలు తండా లకు శాశ్వతం బి టీ రోడ్డు లేవని, సరైన రోడ్డు లేకపోవడంతో రవాణా చాలా ఇబ్బంది. ఎదుర్కొంటుందని అన్నారు. ఇటీవల భారీ వర్షాల కారణంగా గరిష్ట సంఖ్యలో మట్టి ఉపరితల రోడ్డు దెబ్బతిన్నాయని అన్నారు. అందుకోసం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సి ఆర్ ఆర్ 202526 గ్రాంట్ కింద పరిపాలన అనుమతి కోసం 15 పనుల కొరకు 20 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో కూడిన పనులను చేయటానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి సీతక్క కు కోరారు. మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి, త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.నిజామాబాద్ రూరల్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రరేకులపల్లి భూపతిరెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క కు తూంపల్లి, పాకాల గ్రామానికి వెళ్లి రహదారికి బ్రిడ్జ్ కావాలని, బ్రిడ్జ్ కు కావలసిన నిధులు మంజూరు చేయాలని కోరారు. వర్షాకాలంలో తూంపల్లి పాకాల గ్రామాల మధ్య రాకపోకలు ఇబ్బందిగా ఉన్నాయని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు.

# పేద కుటుంబాలకు పెద్ద సహాయం




బాల్కొండ ఆర్.సి, ప్రజా జ్యోతి, నవంబర్ 20 : నిజామాబాద్ జిల్లా భీమ్గల్ పట్టణంలో పేద కుటుంబాల ఆర్థిక భరోసా కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సీఎంఆర్ (చీఫ్ మినిస్టర్ రిలీఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. స్థానిక నాయకుడు అధ్యక్షులు బుదిరే స్వామి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. సుమారు 4 లక్షల రూపాయలు 8 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని బుదిరే స్వామి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజంగా అర్హులైనవారికి చేరుతూ ఉండటం ఆనందకరమని తెలిపారు. ఏ కుటుంబం కూడా ఆర్థిక ఇబ్బందులతో ఇరుక్కుపోకూడదన్న లక్ష్యంతో సీఎంఆర్ చెక్కులు కీలకమైన సహాయంగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు. లబ్ధిదారులు తమ సమస్యలను నేరుగా ప్రభుత్వానికి తెలియజేసి పొందిన ఈ ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పట్టణ అధ్యక్షుడు జై జై నరసయ్య జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ నాగేంద్రబాబు మహేష్ మల్లెల లక్ష్మణ్ సీనియర్ నాయకులు చెప్పాలా గణేష్ సాదుల్లా సుంకరి సురేష్ శ్రీను కల్పన దేశాయ్ గంగామణి సాయమ్మ మొండి దినేష్ ధనిష్ కిరణ్ లతో పాటు ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్య పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, స్థానిక నేతలకు కృతజ్ఞతల తెలిపారు

# పాకాలలో జిల్లా ఇంచార్జి మంత్రి అనసూయ తో
# పత్రికా విలేకరుల బృందం



నిజామాబాద్ రూరల్, (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం పాకాల గ్రామానికి చెందిన ఎవరెస్ట్ శిఖరం అధిగమించిన మాలవత్ పూర్ణ తండ్రి ఇటీవలే మరణించిన విషయాన్ని తెలుసుకున్న నిజామాబాద్ ఇంచార్జి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)గురువారం మాలవత్ పూర్ణను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా సిరికొండ పాత్రికేయ బృందం మర్యాద పూర్వకంగా మంత్రిని కలిసి మంత్రితో ఫోటో దిగారు.



# 12వ వార్షికోత్సవ సభలు

బాల్కొండ ఆర్ సి, ప్రజా జ్యోతి, నవంబర్ 20 : నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలం మెండోర గ్రామంలో అపొస్తులులా టీమ్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ చర్చి మెండోరా యొక్క 12వ,వార్షికోత్సవ సభలు చర్చి పాస్టర్ శ్రీ స్టీఫెన్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంట రమేష్ మాట్లాడుతూ, పుష్కర కాలం కింద కొద్ది మందితో మొదలైన చర్చి కార్యక్రమాలు ఈరోజు బాల్కొండ నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లోని క్రైస్తవ భక్తుల మన్ననలను పొందడంలో చర్చి పాస్టర్ అయినటువంటి స్టీఫెన్ భాస్కర్ ఎంతో కృషి ఉందని తెలిపారు. ఏసుక్రీస్తు బోధించినటువంటి ప్రేమ, కరుణ శాంతి, సత్యం, దయ మార్గాలను అందరూ పాటించి తమ చుట్టు ఉన్న తోటి మానవులను ప్రేమించాలని సమస్త ప్రాణుల పట్ల దయతో మెలగాలని, పేదలకు రోగులకు ఆ పన్నులకి, సేవ చేయడం, ఇవే ఏసుక్రీస్తు ఈ ప్రపంచానికి అందించిన సందేశమని వీటిని మనం అందరం తప్పకుండా పాటించినట్లయితే, మనతోపాటు చుట్టూ ఉన్న సమాజమంతా కూడా వసుదైక కుటుంబం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సాయిలు, మెండోరా గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ రాజేందర్, యువ నాయకులు రామచందర్ గౌడ్, డాక్టర్ రమేష్ చాకలి గంగాధర్ వంజరి రమేష్, కనక నరసయ్య వివిధ గ్రామాల నుంచి వచ్చేసినటువంటి క్రీస్తు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం

బాల్కొండ ఆర్ సి, ప్రజా జ్యోతి, నవంబర్ 20 : నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలందరికీ ఈ కేవైసీ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించినారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి కొత్త పనుల గుర్తింపు కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేయాలని తెలియజేయడమైనది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి బేస్మెంట్ మరియు పైకప్పు లెవెల్ పేమెంట్లు వెంటనే పూర్తి చేయాలని, నర్సరీల నిర్వహణ మరియు వన మహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఆదేశించినారు. మెటీరియల్ పనులకు సంబంధించి పశువుల షెడ్లు గొర్రెల షెడ్లు మరియు ఇంకుడు గుంతల నిర్మాణం వేగవంతం చేయాలని తెలియజేసినారు. ఉపాధి హామీ పనులు ప్రతి గ్రామంలో ప్రారంభించాలని మరియు కూలీలకు కనీస వేతనం వచ్చే విధంగా చూడాలని తెలిపినారు. ఈ సమీక్ష లో ఉపాధి హామీ ఏపీవో జీ నర్సయ్య మరియు ఉపాధి హామీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు సీనియర్ మెట్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పేదలకు ఇచ్చిన

# భూముల సమస్యలను పరిష్కరించాలి

*** రాష్ట్ర మంత్రి సీతక్కకు రైతు, కూలి సంఘాల వినతి**

నిజామాబాద్ రూరల్: నవంబర్, 20 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం పాకాలలో అఖిల భారత ఐక్య రైతు సంఘం, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం కమిటీల ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి సీతక్కకు భూముల సమస్యపై వినతి పత్రం అందజేశారు. సిరికొండ, గడ్కోల్, తూంపల్లి గ్రామాలతో పాటు హుస్సేన్ నగర్ పరిధిలో పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన సాగుభూముల్లో ఫారెస్ట్ అధికారులు అడ్డంకులు సృష్టిస్తున్నారని వారు ఆరోపించారు. సిరికొండ సర్వే నంబర్.532, గడ్కోల్ సర్వేనెంబర్.100, తూంపల్లి పోడు భూముల్లో 2018 నుంచి అటవీ శాఖ అక్రమంగా కందకాలు తవ్వడం, సాగును నిలిపివేయడం జరుగుతున్నదని తెలిపారు. అలాగే హుస్సేన్ నగర్‌లో



సర్వే నెం.836లోని 285 ఎకరాల్లో 140 ఎకరాలు గత 24 ఏళ్లుగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు మొత్తం 70 కుటుంబాలు సాగుచేసుకుంటున్నప్పటికీ పట్టాలు ఇవ్వలేదని చెప్పారు.జాగీర్దార్ సైదర్ జంగ్ నుంచి సీలింగ్ ద్వారా ప్రభుత్వానికి వచ్చిన ఈ భూములను కొంతమంది ప్రభావశీలులు ధరణి ద్వారా మళ్లీ తమ పేర్లకు కట్టించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని సంఘాలు పేర్కొన్నారు. దశాబ్దాలుగా పహాణీల్లో ప్రభుత్వ భూమిగా రికార్డు ఉన్నందున పేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బి. బాబన్న, ఈ. రమేష్, రిక్క. దామోదర్, జి. సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పరిశీలన

ఎడపల్లి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి) : జిల్లాలో మధ్యాహ్న భోజన నాణ్యత పర్యవేక్షణలో భాగంగా గురువారం రోజున జిల్లా ఆహార భద్రతా అధికారిణి టి. సునీత ఎడపల్లి మండలం జానకంపేట గ్రామంలోని ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించారు. వంటగదులు, భోజన తయారీ విధానం, ఆహార ముడి పదార్థాల నిల్వ, పరిశుభ్రత వంటి అంశాలను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వంటసిబ్బందికి వ్యక్తిగత పరిశుభ్రత, వంటగది పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని, అలాగే ఆహార ముడి పదార్థాల కొనుగోలు బిల్లులు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. నాసిరకం



ముడి పదార్థాలు వినియోగించిన పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని మధ్యాహ్న భోజన ఏజెన్సీకి అధికారిణులు హెచ్చరికలు జారీ చేశారు.

# వాలీబాల్ క్రీడల్లో మెరుస్తున్న చిన్నారులు పోటీలకు రెడీ

బాల్కొండ ఆర్ సి, ప్రజా జ్యోతి, నవంబర్ 20 : నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం: బడా భీంగల్ గ్రామంలో అండర్-14 వాలీబాల్ క్రీడాపోటీలకు బాలురు-బాలికలు సిద్ధం బడా భీంగల్ గ్రామ పాఠశాలల నుండి అండర్-14 వయస్సు గల బాలురు, బాలికలు వాలీబాల్ క్రీడా పోటీలలో పాల్గొనడానికి ఎంపికయ్యారు. ప్రాథమిక స్థాయి నుండి ప్రతిభ కనబరుస్తూ వచ్చిన ఈ చిన్నారులు ఇప్పుడు మండలస్థాయి క్రీడా పోటీల్లో తమ ప్రతిభను నిరూపించుకోవడానికి ముందడుగు వేస్తున్నారు. క్రీడా అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలలో విద్యార్థుల శారీరక సామర్థ్యం, ఆటలో నైపుణ్యాలు, జట్టు భావన వంటి అంశాలను పరిశీలించి తదుపరి స్థాయికి ఎంపిక చేయనున్నారు. ప్రతి ఏడాది సాగుతున్న ఈ పోటీలు



గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలపై ఆసక్తిని పెంచుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రీడలు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని, క్రమశిక్షణ, శ్రమ, జట్టు స్ఫూర్తి వంటి విలువలను పిల్లల్లో పెంపొందిస్తాయని ఉపాధ్యాయులు తెలిపారు. పిల్లలు తమ పాఠశాల పేరును సూచిస్తూ మెరుగైన ప్రతిభ చూపాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయి టోర్నమెంట్లో వీరు పాల్గొంటారని పాఠశాల పిడి భూపతి తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణస్వామి శ్రీధర్ పాల్గొన్నారు. స్థానికంగా తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పిల్లలకు శుభాకాంక్షలు తెలుపుతూ పోటీల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నారు .

# ఆపదస్తే అండగా ఉంటా: వినయ్ రెడ్డి

ఆర్మూర్, నవంబర్20 (ప్రజాజ్యోతి) : ఆర్మూర్,నిజామాబాద్ జిల్లా వాస్తవ్యులు పుప్పాల శ్రీధర్ *ఇటీవలే *అనారోగ్యంతో బాధపడుతూ సర్జరీ కోసం నిమ్స్ హాస్పిటల్ లోచేరగా కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కి విన్నవించడంతో వారు స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ద్వారా 5,00,000/ఐదు లక్షల రూపాయల ఎల్ఓసి కాపీని స్వయానా బాధిత కుటుంబ సభ్యులకు హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఆఫీసులో అందజేసిన ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి,ఎల్ఓసి కాపీ ఇప్పించిన ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి,కి ప్రత్యేక ధన్యవాదాలు



# బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎడపల్లి నవంబర్ 20 (ప్రజాజ్యోతి) : ఎడపల్లి మండలంలోని కుర్నపల్లి గ్రామంలో గురువారం కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాలకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వానికి అర్జీ పెట్టుకోగా బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో బాధితులకు అందజేశారు.



ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి, నాయకులు గాంధారి హన్మంత్ రెడ్డి, కట్నపల్లి రాజాగౌడ్, కొండ్ర సంజయ్, ఎజాస్, గంగాధర్, పరిగె సాయిలు, నరేందర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కన్న తండ్రి క్రూరత్వం

## కూతురిపై లైంగిక దాడికి పాల్పడిన కర్కశ తండ్రి

ఎడపల్లి క్రైమ్ నవంబర్ 20 (ప్రజాజ్యోతి) : ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 13 ఏళ్ల బాలికపై కన్న తండ్రే లైంగిక దాడికి పాల్పడిన అమానుష ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మండల కేంద్రానికి చెందిన నిందితుడు గత కొంతకాలంగా తన కన్న కూతురిపై అసభ్యంగా ప్రవర్తిస్తూ శారీరక వేధింపులకు పాల్పడుతున్నట్టు పోలీసులకు అందిన ఫిర్యాదులో వెల్లడైంది. కూతురిపై జరుగుతున్న దారుణాన్ని ప్రశ్నించిన భార్యను కూడా నిందితుడు పలుమార్లు దాడి చేసి బెదిరించినట్టు సమాచారం. కొన్ని రోజుల క్రితం తల్లి ఇంట్లో లేని సమయంలో బాలికపై మరోసారి లైంగిక దాడి జరిపి, విషయం ఎవరికి చెప్పొద్దని భయపెట్టినట్లు తెలిసింది. భయంతో తల్లికి చెప్పిన బాలిక బాధను, “పరువు పోతుంది” అనే భావనతో తల్లి బయటపెట్టలేకపోయినట్టు పోలీసులకు తెలిపింది. అయితే ఇటీవల రాత్రి మరోసారి బాలికపై దాడి జరపడంతో, నిద్రలేచిన భార్య అడ్డుకునే ప్రయత్నం చేయగా ఆమెను కూడా నిందితుడు తీవ్రంగా బెదిరించినట్టు తెలిసింది. దుర్మార్గపు భర్తలో మార్పు కనిపించకపోవడంతో తల్లి ధైర్యం చేసి బుధవారం ఎడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిపై పాక్సో చట్టం సహా సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# పోలీసుల అదుపులో
# ఎం బి ఎం మార్కెటింగ్ చైన్ సిస్టం నిందితుడు

*** మోసపూరిత ప్రకటనలకు ప్రజలు ఆకర్షితులు కాకూడదు పోలీస్ కమిషనర్ వెల్లడి**




నిజామాబాద్4 పోలీస్ స్టేషన్ లో గురువారం తోకల బక్కన్న ఇచ్చిన ఫిర్యాది మేరకు నిజాంబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన దరఖాస్తు ఏమనగా అతను అక్టోబర్ 13వ తారీఖున కోటగల్లీలోని కెనరా బ్యాంకు పక్కకు ఉన్నటువంటి బిఎంబి కంపెనీ చూసి అక్కడికి వెళ్ళగా నిందితుడైన చంద్రశేఖర ప్రసాద్ నన్ను పిలువగా ఫిర్యాది అతనిని కలిసి అతని ద్వారా *మల్టీ లెవెల్ మార్కెటింగ్ చైన్ సిస్టం అయినటువంటి బి ఎం బి కంపెనీ గురించి తెలుసుకొని , అది ఇంగ్లాండు దేశంకు చెందినదని , దాంట్లో పెట్టుబడి పెట్టి కంపెనీ యాడ్స్ కి రేటింగ్ ఇవ్వడం వల్ల తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు పొందవచ్చని, గృహ ఉపకరణాలు, సెల్ ఫోన్లు, పొందవచ్చునని ఫిర్యాదిని మోసపూరిత మాటల ద్వారా నమ్మించగా ఫిర్యాదుదారుడు నిందితుడైన చంద్రశేఖర, ప్రసాద్ యొక్క మాటలు నమ్మి, నిందితుడు పంపిన లింకు ద్వారా తన ఫోన్లో బి ఏం బి కంపెనీకి సంబంధించిన ఆప్ ను ఇన్స్టాల్ చేసుకుని అందులో జాయిన్ అయి, సుమారు రూ : 84,398 రూపాయలను వేరువేరు వేరువేరు లెవెల్స్ లలో విడుదల వారీగా, నిందితుడు ఫోన్లో పంపినటువంటి లింకుల ద్వారా, కంపెనీ యాప్ నందు ఫోన్పే ద్వారా నిందితుడు పంపినటువంటి లింకులలో పెట్టుబడి పెట్టి నిందితుడు చెప్పిన మాయ మాటలకు ఆకర్షితుడై తన రక్తసంబంధీకుల తరపున, తనకు తెలిసిన వారి తరపున కూడా కొంత మొత్తంలో నగదును కంపెనీ ఆప్ యందు పెట్టుబడి పెట్టి, అతని కంపెనీ వాలెట్ అకౌంట్ యందు జమ అయినటువంటి ఫేక్ ఎమౌంటును విత్డ్రా చేయడానికి ప్రయత్నించగా, అమౌంట్ విత్డ్రా కాలేదని తాను మోసపోయానని తెలుసుకొని, పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది. నిందితుడు ఈ విధంగా సుమారు 22 మందిని మోసం చేసినట్లు తెలిసింది. ఇట్టి బిఎంబి కంపెనీ పెట్టుబడులు పెట్టి సుమారు 750 మంది వరకు మోసపోయినట్లుగా తెలిసినది. బాధితులు ఇట్టి బిఎంబి కంపెనీ యందు పెట్టుబడి పెట్టినటువంటి డబ్బుల విలువ సుమారు కోటి నుండి కోటిన్నర వరకు కలదు. ప్రస్తుతం ఇట్టి BMB కంపెనీకి చెందినటువంటి యాప్ పనిచేయటం లేదు. కంపెనీ పంపిన లింకులన్నీ కూడా చైనా బేస్డ్ లింకులని ఆ లింకుల ద్వారా పంపినటువంటి కోటి నుండి కోటినర రూపాయలు చైనా బేస్డ్ లింకులకు డైవర్ట్ అయినట్లు సమాచారం కలదు.కావున ఈ సందర్భంగా ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా ఎవ్వరు కూడా ఇలాంటి మోసపూరితమైనటువంటి మల్టీ లెవెలింగ్ మార్కెటింగ్ చైన్ సిస్టం యందు తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో లాభాలను పొందాలని ఉద్దేశంతో పెట్టుబడులు పెట్టకూడదు మోసపోకూడదు ఇలాంటి ఎరవేసి మభ్యపెట్టి మోసపూరిత మాటలు చెప్పి ఆకర్షణ చేసేటువంటి వ్యక్తుల గురించి తమ ఏరియాలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్ నందు సమాచారం ఇచ్చి దరఖాస్తు ఇవ్వాలని పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య తెలిపారు.

# మంత్రి అనసూయకు జి పి కారో బార్లు వినతి పత్రం అందజేత

నిజాంబాద్ రూరల్: నవంబర్, 20 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం పాకాల గ్రామానికి గురువారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) రావడంతో జిపి కారో బార్లు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి కారోబార్ల జిపి సిబ్బంది యొక్క సమస్యలను వివరించడం జరిగింది. కారోబార్లను గత ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్లుగా గుర్తించి జీవో 51 తెచ్చింది. దీని ద్వారా కారోబార్లకు విలువ లేకుండా పోయింది. గ్రామపంచాయతీ ఏర్పడ్డ నుండి విధులు నిర్వహిస్తున్న కారోబార్లు, పంచాయతీ కార్యదర్శి నిర్వహించే అన్ని పనులు చేస్తున్న ఎలాంటి గుర్తింపు లేదు. కావున జీవో 51 రద్దుచేసి మల్టీపర్పస్ వర్కర్లుగా రద్దు చేయాలని వినపత్రం మంత్రికి అందించారు. అర్హులైన కారోబార్లకు జీవన్ కార్యదర్శులుగా అసిస్టెంట్ కార్యదర్శులుగా బిల్ కలెక్టర్ హోదా కల్పించాలని మంత్రికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీల కారో బార్లు పాల్గొన్నారు.

# రేపు నగరానికి రాష్ట్రపతి రాక



రాష్ట్రపతి ద్రౌపది ముర్మ నేడు నగరానికి రానున్నారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన భారతీయ కళామహోత్సవ్ 2025ను ఆమె ప్రారంభిస్తారు. డిస్కవర్ ద కలర్, క్రాఫ్ట్, కల్చర్ అండ్ ఫ్లేవర్స్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా ఇన్ హైదరాబాద్ పేరిట ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక, పర్యాటక, చేనేత, జౌళి మంత్రిత్వ శాఖల సహకారంతో నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి రాష్ట్రపతితో పాటు తెలంగాణ, రాజస్థాన్, గోవా గవర్నర్లు జిష్ణుదేవ్ వర్మ, బి హరిబాబు, పి అశోక గజపతి రాజు, కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర మంత్రి సీతక్క, తదితరులు హాజరుకానున్నారు. సాయంత్రం 5 గంటలకు రాష్ట్రపతి ప్రసంగం ఉంటుంది. కాగా... ఈ కార్యక్రమం ఈ నెల 22 నుంచి 30వ తేదీ వరకు కొనసాగుతుంది. 9 రోజుల పాటు కొనసాగే ఈ కళామహోత్సవ్ లో హస్తకళలు, జానపద, శాస్త్రీయ, సంగీత, నృత్యాలు, పర్యాటక శాఖ ప్రదర్శనలు, వివిధ రకాల వంటకాల రుచులు, సహా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. ఈ కార్యక్రమానికి వచ్చే సందర్శకుల కోసం ప్రవేశం ఉచితంగా ఉంటుంది. https://visit.rashtrapatibhavan.gov.in/planvisit/rashtrapatinilayamhyderabad/p2/p2 లింక్ ద్వారా ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఉచితంగా టికెట్స్ బుక్ చేసుకోవచ్చు.

# విద్యుత్ బస్సుల విధానంపై దేశవ్యాప్త చర్చలు..
# 23న చెన్నైలో కీలక జాతీయ సదస్సు




విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీలకు మరింత అవకాశాలు కల్పించాలన్న డిమాండ్‌తో, ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 23న చెన్నైలో జరగనున్న జాతీయ సదస్సుకు టీజీఎస్ఆర్టీసీ కార్మిక సంఘాలను హాజరుకావాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ యూనియన్ ఆహ్వానించింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు సంయుక్తంగా చేసిన ప్రకటనలో, విద్యుత్ బస్సుల కొనుగోలు, నిర్వహణ హక్కులను ఆర్టీసీలకే ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం తెస్తున్న కొత్త విధానంలో సమూల మార్పులు అవసరమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 56 ఆర్టీసీల కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొననున్న ఈ సదస్సులో, ప్రస్తుతం అమల్లో ఉన్న ఫేమ్, పీఎంఈ డ్రైవ్ వంటి పథకాల ద్వారా పీపీపీ మోడల్‌లో జీసీసీ కాంట్రాక్టులను ప్రవేశపెట్టడం వల్ల సబ్సిడీలు కార్పొరేట్లకు మళ్లుతున్నాయని వారు విమర్శించారు. ఈ విధానం ఆర్టీసీలను మరింత నష్టాల్లోకి నెడుతుందని, భవిష్యత్తులో ఆర్టీసీ బస్సుల వ్యవస్థ సైతం ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరించారు. కాలుష్య నియంత్రణ పేరుతో దేశవ్యాప్తంగా ఉన్న 1,40,000 ఆర్టీసీ బస్సులను పూర్తిగా విద్యుత్ బస్సులుగా మార్చాలన్న కేంద్ర నిర్ణయం ఉద్యోగ భద్రతపై ప్రభావం చూపుతుందని యూనియన్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వము కూడా హైదరాబాద్‌లో 2,000 బస్సులను విద్యుత్ బస్సులుగా మార్చే ప్రక్రియను ప్రారంభించిందని గుర్తుచేశారు. ఈ మొత్తం పరిణామాలపై విస్తృత చర్చ జరిపి, దేశంలోని అన్ని ఆర్టీసీ కార్మిక సంఘాల అభిప్రాయాలను సమగ్రంగా తీసుకుని ఐక్యంగా ముందుకు వెళ్లడం కోసం ఈ సదస్సు ఏర్పాటు చేసినట్టు వీరాంజనేయులు, వీఎస్ రావు వెల్లడించారు.